## ముఖారి

గోవిందాదినామోచ్చారణ కొల్లలు దొరకెను మనకిపుడు
ఆవలనీవల నోరఁ గుమ్మలుగ నాడుద మీతనిఁ బాడుదము ॥

సత్యము సత్యము సకలసురలలో
నిత్యుఁడు శ్రీహరి నిర్మలుఁడు
ప్రత్యక్షమిదే ప్రాణులలోపల
అత్యంతము శరణనరో యితని. ॥

చాటెడి చాటెడి సకలవేదములు
పాటించినహరి పరమమని
కూటస్థుఁ డీతఁడు గోపవధూపతి
కోటికి యీతనిఁ గొలువరో జనులు. ॥గో

నిలుచున్నాఁ డిదె నేఁడును నెదుటను
కలిగిన శ్రీవేంకటవిభుఁడు
వలసినవారికి వరదుఁ డీతఁడు
కలఁడు గలఁ డితనిఁ గని మనరో. ॥గోవి